RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 131 పేజీలు - 08 బుధవారం 08 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

- పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం



తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 07:తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మేఘావృత


మిగతా2లో...

## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు

హర్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు

మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్



2లో

## ఆ లెక్కలతో మాకు సంబంధం లేదు

కేరళం సీఎం లేఖపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 07: తెలంగాణ రాష్ట్రంలో 2014–2023 మధ్య పరిపాలనకు, తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆకాలం బీఆర్‌ఎస్–బీజేపీ దుష్పరిపాలన అని తప్పించుకొనే ప్రయత్నం చేశారు. అదే సమయంలో కేరళంలో మాత్రం గత యూడీఎఫ్ ప్రభుత్వాల వల్లే అభివృద్ధి జరిగిందని పునరుద్ఘాటించారు. కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన ప్రత్యుత్తరంలో 2023–24 నిటిఆయోగ్ ఎస్డీజీ సూచికను ప్రస్తావించిన విషయం

మిగతా2లో...

## ముగిసిన ప్రచారం

నేడు మూడు రాష్ట్రాల్లో పోలింగ్



తొలి అక్షరం/న్యూఢిల్లీ ,ఏప్రిల్ 07: కేరళం, పుదుచ్చేరి, అసోం రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ముగిసింది. ఈ రాష్ట్రాల శాసనసభలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరుగనుంది. కేరళంలో ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ప్రధాన పోటీ జరుగుతుండగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూడా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోంది. 2021 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో 97 శాతం నెరవేర్చామంటూ ఎల్డీఎఫ్ ప్రోగ్రెస్

మిగతా2లో...

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

● బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల ● నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పిసిసి చీఫ్



తొలి అక్షరం/నాగర్ కర్నూల్,ఏప్రిల్ 07: తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటు న్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు.

మిగతా2లో...

## తెలంగాణ సీఎంను నమ్మొద్దు

- ఆయన వాదన, ప్రచారమంతా అబద్ధం
- కేరళంలో వామపక్ష ప్రభుత్వ అద్భుత పాలన కొనసాగాలి
- ఎల్డీఎఫ్‌ను గెలిపించండి
- కేరళం ఓటర్లకు కల్వకుంట్ల కవిత వీడియో



## యూరియాను శాస్త్రీయంగా వాడాలి

యూరియా యాప్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

అధిక వాడకం వల్ల భూసారం తగ్గిపోతుంది: మంత్రి తుమ్మల



తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 07:దేశంలోనే అధికంగా యూరియా వాడుతున్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉందని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని మంత్రి తుమ్మల అన్నారు. రైతులు యూరియాను అధికంగా వినియోగించ వద్దని కోరారు. యూరియాను అధికంగా వాడటం వల్ల, నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, రానురాను దిగుబడులు కూడా తగ్గుతాయని, చీడ పీడల సమస్యలు


మిగతా2లో...

## తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

కర్రెగట్టుల్లో స్వేచ్ఛగా తిరిగే వెసలుబాటు

మావోయిస్టు అడ్డాల్‌ఓ అభివృద్ధి పరుగులు

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి




తొలి అక్షరం/ములుగు,ఏప్రిల్ 07:తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసిందని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు తుపాకుల మోతతో, అశాంతితో నిండిన తెలంగాణ అటవీ ప్రాంతాల్లో


మిగతా2లో...

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ

ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే

ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 07: ప్రాచీనకాలం నుంచి కొనసాగుతోన్న సంప్రదా యాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళలకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడమనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయ సమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10–50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి.

మిగతా2లో...

## కాంగ్రెస్‌ది గడీ బేడీల పాలన

● అసైన్డ్ భూములకు పట్టాలివ్వాలి ● అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ● పరిగి వెళ్తుండగా అప్పా జంక్షన్ వద్ద బీఆర్ఎస్ నేతల అరెస్ట్ ● కొద్దిసేపు హైడ్రామా, శంషాబాద్ పీఎస్‌కు తరలింపు



తొలి అక్షరం/గండిపేట,ఏప్రిల్ 07: రేవంత్‌రెడ్డి పాలన అంటే గడీ, బేడీల పాలన అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్ రావు విమర్శించారు. పేదల భూములపై రాబందులా రేవంత్‌రెడ్డి వాలుతున్నాడని విమర్శించారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన అసైన్డ్ భూములకు పట్టాలివ్వాల్సింది పోయి గుంజుకుంటా రా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో ఇండిస్ట్రీయల్ కారిడార్‌లో భాగంగా భూములు కోల్పోతున్న రాపోలు, కాడ్లాపూర్ రైతులను పరామర్శించడానికి బీఆర్ఎస్ నేతలు మంగళవారం ఉదయం కోకాపేటలోని హరీశ్‌రావు

మిగతా2లో...

# తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు శాంతి గీతం వినిపిస్తోంది. దశాబ్దాల కాలంగా మావోయిస్టులకు అడ్డాగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోంది. తెలంగాణలో మావోయిజం పూర్తిగా అంతరించిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. 'ఫేస్ టు ఫేస్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కర్రెగుట్టల వంటి మారుమూల ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితులను వివరించారు. ఒకప్పుడు దట్టమైన అడవుల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టుల ఉనికి ఇప్పుడు తెలంగాణలో లేదని డీజీపీ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ విజయవంతం కావడంతో పాటు, కీలక నాయకత్వం , సైన్యాధ్యక్షులు సైతం బయటకు రావడంతో ఆ వ్యవస్థ పూర్తిగా కొలాప్స్ అయిందని ఆయన పేర్కొన్నారు.

ఇప్పుడు ఈ ప్రాంతాలు నక్సల్ రహిత జోన్లుగా మారాయని, ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని తెలిపారు. గతంలో కనీస సౌకర్యాలు లేకపోవడమే నక్సలిజం పెరగడానికి ప్రధాన కారణమని గుర్తించిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ లోటును భర్తీ చేస్తోంది. బాహ్య ప్రపంచంతో సంబంధం లేని కర్రెగుట్టల వంటి ప్రాంతాలకు ఇప్పుడు బిటి రోడ్ల నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల ఆదివాసీలకు రవాణా సౌకర్యం మెరుగుపడింది. అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లడానికి గ్రామస్తుల కోసం ప్రభుత్వం ఒక ఆటో , టూ వీలర్‌ను కమ్యూనిటీ వాహనాలుగా అంద జేసింది. గతంలో 12-13 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఇప్పుడు తొలగిపోయింది. ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేని మారుమూల ఇళ్లకు సోలార్ కందిళ్లను పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం చీకట్లన ు తొలగిస్తోంది. కనీసం ఆధార్ కార్డులు, ఓటు హక్కు వంటి కనీస గుర్తింపు కూడా లేని ఆదివాసీలకు ఇప్పు డు అన్ని ప్రభుత్వ ఫలాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ బాస్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్య టించారు. ఈ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని, అటవీ వనరులను కాపా డుకుం టూనే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని డీజీపీ భరోసా ఇచ్చారు. తుపాకీ గొట్టం ద్వారా కాకుం డా, అభివృద్ధి ద్వారానే మార్పు సాధ్యమని తెలంగాణ ప్రభు త్వం నిరూపిస్తోంది. కర్రెగుట్టల వంటి ప్రాంతాల్లో వేసి న రోడ్లు కేవలం రవాణా కోసమే కాదు, ఆ ప్రజల ఉ జ్వల భవిష్యత్తుకోసంవేసిన బాటలు అని చెప్పవచ్చున్నారు.

# శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దీన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదని ప్రభుత్వం చెప్పింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. ఏదైనా అశాస్త్రీయ విధానం ఉంటే, దాన్ని శాసనాల ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రతి మతపరమైన విధానాన్ని గౌరవించాలని, ప్రతి అంశాన్ని హుందాతనానికి, శరీర స్వేచ్ఛకు ఆపాదించలేమన్నారు. మసీదుకు వెళ్లినా, గురుద్వారకు వెళ్లినా.. ముఖాన్ని కప్పుకోవాల్సి వస్తుందని, అప్పుడు నా గౌరవాన్ని, హక్కును లాక్కున్నారని అనలేమని తుషార్ మెహతా చెప్పారు. మతపరమైన స్వేచ్ఛను రాజ్యాంగం రక్షిస్తుందన్నారు.

# కాంగ్రెస్‌ది గడీ బేడీల పాలన

(మొదటి పేజీ తరువాయి)

ఇంటి నుంచి బయలుదేరారు. అయితే అక్కడ బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా మాజీ మంత్రులు పి.సబితారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు పలువురు పరిగి బయలుదేరగా.. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ పరిధిలోని అప్పా జంక్షన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారో తెలియకపోవడంతో బీఆర్ఎస్ నేతలు పోలీసుల కాన్వాయిని ఫాలో అయ్యారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలను శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పుచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా కోకాపేట, శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యమని గొప్పగా చెప్పుకునే సీఎం ఏడో గ్యారంటీ ఎక్కడీ అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, ప్రతిపక్ష నాయకులు పోరాటం చేస్తుంటే పోలీసులను పెట్టి దౌర్జన్యంగా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల గురించి మాట్లాడితే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారనీ, ఇప్పుడు రైతులను కలవకుండా నిర్బంధాలు పెడుతున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట భూములను లాక్కొని పరిశ్రమలు ఏర్పాటు చేయడం ఏమిటనీ ప్రశ్నించారు. రైతులతో మాట్లాడటానికి, వారికి భరోసా కల్పించడానికి వెళుంటే మార్గమధ్యలో అరెస్టు చేశారని తెలిపారు. రేవంత్‌రెడ్డి దౌర్జన్యాలను ఎదుర్కొంటామని, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రెండు, మూడు పంటలు పండే భూముల్లో చేపట్టిన బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నోటిఫికేషన్ వెనక్కి తీసుకునే వరకూ తమ పార్టీ రైతుల తరపున పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ఇలాక అని, అక్కడ పచ్చని వ్యవసాయ భూములను గుంజుకోవడం దారుణమని అన్నారు. అధికారంలోకి రాకముందు పోడు భూములకు, అసైన్ భూములకు పట్టాలిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రజా పాలన పేరుతో పేదల భూములను లాక్కోవడం సరికాదన్నారు. పిచ్చోడి చేతికి రాయి ఇచ్చినట్టు రాష్ట్రంలో సీఎం పాలన సాగుతోందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీల భూములను వారికి దక్కకుండా చేయడం బాధాకరమన్నారు. కోహెడ వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించిన స్థలంలో కాదని మరో చోట మార్కెట్ యార్డు నిర్మిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 2016 నుంచి కోర్టులో కేసు ఉన్న స్థలాన్ని మార్కెట్‌యార్డుకు కేటాయించి, ప్రభుత్వ స్థలాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడం సరికాదని తెలిపారు. కోహెడ మార్కెట్ యార్డు విషయంలో తాము చెప్పిన విషయాన్నే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా ఈ రోజు చెప్పారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల భూములను లాక్కోవడమే పనిగా పెట్టుకుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పేదల భూములు వారికే దక్కేలా పోరాడుతామని స్పష్టం చేశారు.

# యూరియాను శాస్త్రీయంగా వాడాలి


(మొదటి పేజీ తరువాయి)

పెరుగుతాయని తెలిపారు. ఇప్పుడు పంటల కోతల సమయం వచ్చిందని, రైతులు కోతల అనంతరం వచ్చే పంట వ్యర్థాలను కాల్చవద్దని అన్నారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా.. ఈ రోజు నిర్వహించి రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి సచివాలయం నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రిగారు.. యూరియా యాప్ మరియు యూరియా వినియోగం వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతునేస్తం కార్యక్రమంలో రైతులు అధికంగా పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. యూరియా యాప్ పై రైతుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ తో లైన్లలో నిలబడే బాధ తప్పిందని, ఇంట్లో నుంచే యూరియాను బుక్ చేసుకోని, ఉచిత సమయంలో తెచ్చుకునేందుకు వీలు కలిగిందని, దీంతో సమయం వృథా కాకుండా ఉందని రైతులు యూరియా యాప్ ని కొనియాడారు. భవిష్యత్తులో కూడా యూరియా యాప్ తోనే యూరియా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని రైతులు కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని, రైతుల అభిప్రాయాల మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రిగారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధిక యూరియా వాడకం ద్వారా వచ్చే అనర్థాలను రైతులకు మంత్రి వివరించారు. రైతులు తాము పండించే అన్ని పంటలలో పామాయిల్ పంటను కూడా వేయవచ్చని, పామాయిల్ పంటను వేసి కూడా వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులందరు పామాయిల్ పంటను వేసినట్లయితే స్థిరమైన అధిక ఆదాయం పొందే వీలుంటుందని అన్నారు. సచివాలయంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, సర్పంచ్ లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రతిపాదించిన డంపింగ్ యార్డు పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.

# అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

**తొలి అక్షరం/సూర్యాపేట,ఏప్రిల్ 07:** అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర సరిహద్దుల్లో ధాన్యం ఎగుమతులు, దిగుమతులపై కట్టుదిట్టమైన నిఘా ఉంచామని స్పష్టం చేశారు. ఈ రబీ సీజన్‌లో 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఉందని తెలిపారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు తమ ప్రభుత్వం సన్నద్ధమైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,251 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. అందుబాటులో 16 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయని తెలిపారు. అంతకుముందు హుజూర్ నగర్ రామస్వామి గట్టు సమీపంలో ఐటీ కాలేజీతో పాటు మోడల్ కాలనీ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 116 ఎకరాల్లో నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్ల మోడల్ కాలనీ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తాయని చెప్పుకొచ్చారు. కాలనీ నిర్మాణానికి రూ.125 కోట్లు ఖర్చు, అదనంగా రూ.20 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగు తుందని, ఎలాంటి పైరవీలకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. మొదటి విడతలో 1500 మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులో మోడల్ కాలనీ ప్రారంభోత్సవం జరుగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



# వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణంతో పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండగా, సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. రైతులు, ప్రయాణికులు సైతం వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పిడుగులు తాటి చెట్లు, విద్యుత్ స్తంభాల మీద ఎకువగా పడుతుంటాయి. కాబట్టి వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో ఉండకూడదు. ఒక్కోసారి పిడుగు పడ్డ ప్రదేశంలోనే మరోసారి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతానికి వెళ్లకూడదు. వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోర్డులు, కెమెరాలు, సెల్‌ఫోన్లు దగ్గర ఉంచుకోక పోవడం చాలా మంచిది. పశువులను గుడిసెలు, కొట్టాలు, షెడ్లలో కట్టివేయాలి. చెట్ల కింద ఉంచొద్దు. ఉరుములు, మెరుపులతో వర్షం పడినప్పుడు రైతులు పొలాల వద్ద ఉండకూడదు.

# ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

**తొలి అక్షరం/వాషింగ్టన్,ఏప్రిల్ 07:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు.

# ఆ లెక్కలతో మాకు సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. దీనిపై మళ్లీ సీఎం రేవంత్‌రెడ్డి మరో లేఖ రాసారు. అనేక రాష్ట్రాల సీఎంలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈడీ, సీబీఐలతో వేధిస్తున్నదనీ, కానీ కేరళం సీఎం జోలికి వెళ్లట్లేదంటూ పినరయి విజయన్ ప్రభుత్వ నిజాయితీని శంకిస్తూ ఆ లేఖలో రాసుకొచ్చారు. కేరళంలో పంచాయతీరాజ్ వ్యవస్థ విజయానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కరుణాకరన్, ఉమెన్ చాందీల కృషే కారణమంటూ ఆ క్రెడిట్‌ను తమపార్టీ ఖాతాలో వేసుకొనే ప్రయత్నం చేశారు.కేరళంలో ఉపాధి లేక యువత విదేశాలకు వెళ్తున్నారని విమర్శించిన ఆయన, విదేశీ మారకద్రవ్యం రూపంలో దేశానికి వస్తున్న సంపదను విస్మరించే ప్రయత్నం చేశారు. తెలంగాణలో మాదిరే అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ నియామకాలు, స్వయ ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం వంటివి కేరళంలో అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. అయితే సీఎం రేవంత్‌రెడ్డిది అబద్ధాలతో కూడిన వితండవాదం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వీడియో సందేశం విడుదల చేసిన విషయం తెలిసిందే.

# ముగిసిన ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

రిపోర్టును విడుదల చేసింది. సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్డీఎఫ్ గత దశాబ్ద కాలంగా కేరళంలో అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. 2021 ఎన్నికలలో ఎల్డీఎఫ్ 99 స్థానాలలో విజయం సాధించి వరుసగా రెండోసారి అధికారాన్ని చేపట్టింది. 1977 తర్వాత ఆ రాష్ట్రంలో ఏ పార్టీ లేదా కూటమి వరుసగా రెండుసార్లు విజయం సాధించడం అదే మొదటిసారి. కాగా అసోంలో 126, కేరళంలో 140, పాండిచ్చేరిలో 30 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. అసోంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోంది. 2021 ఎన్నికలలో ఆ రాష్ట్రంలో బీజేపీ విజయం సాధించింది. ప్రచారం ముగుస్తుండడంతో వివిధ పార్టీలకు చెందిన అగ్రనేతలు ఓటర్లను ఆకట్టుకునేందుకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. తమిళనాడులో ఈ నెల 23న ఒకే విడతలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. పశ్చిమబెంగాల్‌లో ఈ నెల 23, 29 తేదీలలో రెండు దశలుగా పోలింగ్ జరుగుతుంది. అన్ని రాష్ట్రాలలోనూ వచ్చే నెల 4న ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలు ప్రకటిస్తారు.

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎంను నమ్మొద్దు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 07:**తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న వాదన, ప్రచారమంతా అబద్ధమనీ, ఆయన పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ జాగతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేరళం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ వేదికగా ఆమె ఇంగ్లీషులో వీడియో సందేశాన్ని విడుదల చేశారు. కేరళం సీఎం విజయన్ నేతత్వంలోని వామపక్ష ప్రభుత్వ పాలన అద్భుతంగా ఉందనీ, ఆ పాలనను కొనసాగించేలా ఎల్డీఎఫ్‌కు, విజయన్‌కు ఓటు వేయాలని ఆమె కోరారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మరేదీ అమలు చేయలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ కేరళం ప్రజల్ని మోసం చేస్తుందన్నారు.

తెలంగాణలో హామీలిచ్చారే తప్ప, ఉద్యోగాలు, రైతులకు బోనస్, వద్ధులకు పింఛన్, బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వలేదని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ చరిత్ర అంతా అవినీతి, మోసంతో కూడుకుని ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఏటీఎం సెంటర్‌గా మార్చుకుందనీ, ఇక్కడి అవినీతి సొమ్ముతో రేవంత్‌రెడ్డి కేరళం వస్తున్నారని విమర్శించారు. "స్వేచ్ఛాయుతమైన ఆలోచనలు బతకాలి. లెఫ్ట్ ప్రభుత్వం కొనసాగాలి. విజయన్ పాలన అద్భుతంగా ఉంది. తెలంగాణ సీఎంను నమ్మొద్దు. ఆయన వాదన, ప్రచారమంతా అబద్ధమే. లెఫ్ట్‌కు, విజయన్ కు ఓటు వేయండి" అని కవిత కేరళం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. త్వరలో తెలంగాణలో నూతన రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నట్టు ఆమె ప్రకటించారు.

# వినియోగదారుల సేవలోనే విద్యుత్ శాఖ





● నాణ్యమైన విద్యుత్ సరఫరాకు పెద్దపీట: ఎస్ఈ వెంకన్న ● బృందావన్ కాలనీలో 'ప్రజాబాట' ● సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల హామీ

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్7:** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే కాకుండా వారి సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమే మా ప్రాధాన్యత అని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) వెంకన్న స్పష్టం చేశారు.వినియోగదారుల సమస్యలను వారి వద్దకే వెళ్లి పరిష్కరించాలనే సంకల్పంతో విద్యుత్ శాఖ చేపట్టిన 'ప్రజాబాట' కార్యక్రమం మంగళవారం బోడుప్పల్ సెక్షన్ పరిధిలోని బృందావన్ కాలనీలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) వెంకన్న, డివిజనల్ ఇంజనీర్ (డిఈ) సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఈ వెంకన్న మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని,తక్షణ పరిష్కారం చూపేందుకే ఈ ప్రజాబాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కాలనీలో లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, వేలాడుతున్న విద్యుత్ తీగల క్రమబద్ధీకరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం డిఈ సుబ్బారావు మాట్లాడుతూ....ఎండలు పెరుగుతున్న దృష్ట్యా విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉందని లోడ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.
విద్యుత్ బిల్లులు,కొత్త కనెక్షన్ల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.అనంతరం విద్యుత్ పొదుపు,భద్రతపై ఏడీఈ రవీందర్,ఏఈ వేణుగోపాల్ కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు.విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అధికారులు నేరుగా తమ వద్దకు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకోవడం పట్ల కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై పాలకులు చొరవ చూపాలి: సిపిఎం





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 7:** గ్రామాలలో నెలకొని ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికై పాలక ప్రజాప్రతినిధులు అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెల్లెల పెంటయ్య అన్నారు సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా నీర్నేముల గ్రామంలో మంచినీటి ట్యాంక్ ను పరిశీలించి వారు మాట్లాడుతూ మంచినీటి ట్యాంక్ కు మెట్లు ఏర్పాటు చేయాలని శిధిలావస్థకు చేరిన మెట్ల వల్ల శుభ్రపరచడానికి వీలు లేకుండా పోయిందని శాశ్వత పరిష్కారం దిశగా ప్రజా ప్రతినిధులు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అనంతరం వ్యవసాయ మార్కెట్లో వడ్ల రాశులను పరిశీలన చేసి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఇప్పటికే వాతావరణం ఉరుములు,మెరుపులతో ఈదురు గాలులు వీయడం జరుగుతుందని అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్ మాజీ ఎంపిపి నాగటి ఉపేందర్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నాగటి లక్ష్మణ్ నాయకులు మేడి ముకుంద,బోయిని మల్లేశం, నాగటి అంజయ్య,పాల్వాయి చంద్ర శేఖర్ రెడ్డి, నాగటి రవి, ఏశబోయిన ముత్యాలు, ఆవుల యాదయ్య, పిట్టల నాగరాజు, యాకన్న రాములమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: రామన్నపేట ఎస్ఐ డి.నాగరాజు





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 7:** రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రామన్నపేట ఎస్ఐ డి.నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ ఐ నాగరాజు మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తలు,కమ్యూనిటీ పోలీసింగ్ ప్రాధాన్యం,డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు,చైన్ స్నాచింగ్ నివారణ చర్యలపై గ్రామస్తులకు వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.అలాగే పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ చిన్నారుల రక్షణలో సమాజ బాధ్యతను గుర్తుచేశారు.బాల్య వివాహాల నివారణపై చట్టపరమైన అంశాలను వివరించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద ఘటనలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నరసింహ,సురేష్,మధు, గ్రామస్తులు,యువత పాల్గొన్నారు.

# సాంకేతిక రంగంలో పెండ్యాల ముద్దుబిడ్డ మెరుపు: డా. పెసరు రాజుకు పీహెచ్‌డీ

**ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి సమాచార సాంకేతిక విభాగంలో డాక్టరేట్ పట్టా**

**అత్యాధునిక చిత్ర విశ్లేషణ సాంకేతికతపై వినూత్న పరిశోధనలకు గుర్తింపు**

**భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త పర్యవేక్షణలో ఘన విజయం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 7:** సృజనాత్మకతకు పట్టుదల తోడైతే అద్భుతాలు సాధించవచ్చని నిరూపించారు పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన యువ మేధావి పెసరు రాజు. హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు 'సమాచార సాంకేతిక' (ఐటీ) విభాగంలో ఆయనకు 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' (పీహెచ్‌డీ) పట్టాను ప్రదానం చేశారు.**పరిశోధన విశేషాలు:** డాక్టర్ రాజు "3డీ సిఎన్ఎన్ ప్రక్రియ ద్వారా హైపర్‌స్పెక్ట్రల్ చిత్రాల వర్గీకరణ" అనే అత్యంత క్లిష్టమైన మరియు ఆధునిక సాంకేతిక అంశంపై తన పరిశోధనను సాగించారు. ఉపగ్రహాల ద్వారా అందే చిత్రాలను మరింత స్పష్టంగా, వేగంగా విశ్లేషించేందుకు ఈ పరిశోధన ఎంతో దోహదపడుతుంది. ముఖ్యంగా వ్యవసాయం, పర్యావరణం మరియు రక్షణ రంగాల్లో ఈ సాంకేతికత విప్లవాత్మక మార్పులకు నాంది కానుంది.**అంతరిక్ష శాస్త్రవేత్త మార్గదర్శకత్వంలో..** హైదరాబాద్‌లోని 'నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్' (ఎన్ఆర్ఎస్సీ) – ఇస్రోకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎం. నరేష్ కుమార్ పర్యవేక్షణలో రాజు ఈ పరిశోధనను అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేశారు. శాస్త్ర సాంకేతిక రంగంలో ఆయన కనబరిచిన ప్రతిభను విశ్వవిద్యాలయ ఆచార్యులు ప్రత్యేకంగా కొనియాడారు.గ్రామీణ నేపథ్యం నుండి వచ్చి, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించడం పట్ల పెద్ద పెండ్యాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన ప్రతిభతో గ్రామానికి, కుటుంబానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన డాక్టర్ పెసరు రాజును కుటుంబ సభ్యులు, మిత్రులు మరియు సహచరులు అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# ఉపాధి పనులను పరిశీలించిన రామన్నపేట ఎంపీడీవో ఏ .రాములు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 7:** జనశీపల్లి గ్రామములో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ వాటర్ హార్వెస్టింగ్ పాండ్ పనులను పరిశీలిస్తున్న యం. పి. డి. ఓ ఏ రాములు ఏ. పి. ఓ పి. వెంకన్న కూలీల సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బండ సరోజ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# నిరుద్యోగుల పాలిట కల్పవల్లి "సహాయ జాబ్స్" ఒక్క ఆధార్ కార్డుతో మీ భవిష్యత్తుకు భరోసా

**డావ రఘు అద్భుత సేవలకు నిదర్శనం!**


**తొలి అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ**

**తన సేవా ప్రస్థానాన్ని వివరించిన**

**సహాయ సంస్థ అధినేత రఘు.**

**వేలాది మందికి ఉపాధి కల్పించడమే కాకుండా, ఉచిత వసతి మరియు భోజన సౌకర్యం కల్పిస్తున్న అరుదైన వేదిక.**

**చదువుతో సంబంధం లేకుండా నెలకు ₹20,000 వరకు సంపాదించే సువర్ణావకాశం.**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 7:** ఎంతో మంది నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, సేవా మార్గంలో పయనిస్తున్న ి"సహాయ జాబ్స్"ి నేడు తెలుగు రాష్ట్రాల్లో ఒక సంచలనంగా మారింది. ఈ సంస్థ అధినేత ిరఘుి తొలి అక్షరం ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడుతూ తన మనసులోని మాటను పంచుకున్నారు. కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా, సమాజంలో కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.డావ రఘు మరియు డావ నీలు రఘు సారథ్యంలో నడుస్తున్న ఈ సంస్థ, హైదరాబాద్‌లోని మియాపూర్ ప్రధాన కేంద్రంగా అద్భుతమైన సేవలను అందిస్తోంది. ఇప్పటివరకు వేలాది మందికి గౌరవప్రదమైన ఉద్యోగాలను కల్పించి, వారిని ఆర్థికంగా నిలబెట్టిన ఘనత ఈ సంస్థకే దక్కుతుంది. వృద్ధుల సంరక్షణ, చిన్నపిల్లల పర్యవేక్షణ మరియు రోగులకు సపర్యలు చేసే పనుల్లో ఎంతో మందిని భాగస్వాములను చేస్తూ, అటు సేవను ఇటు ఉపాధిని మేళవిస్తున్నారు.**ఆధార్ కార్డు ఉంటే చాలు – ఉద్యోగం మీ సొంతం:** చదువు లేదని బాధపడే వారికి, సరైన గుర్తింపు లేక ఇబ్బంది పడే వారికి రఘు ఒక గొప్ప భరోసా ఇచ్చారు. మీ దగ్గర కేవలం ిఆధార్ కార్డుి ఉంటే చాలు, వెంటనే నియామకం చేపట్టి శిక్షణ అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు 20,000 వరకు వేతనంతో పాటు, ఉండటానికి సురక్షితమైన వసతి మరియు పౌష్టిక ఆహారాన్ని సంస్థే ఉచితంగా అందిస్తోంది. ముఖ్యంగా శ్రీమంతులు మరియు VIPల ఇళ్లలో పని చేసే అవకాశం కల్పించడం ద్వారా, పని చేసే వారికి తగిన గౌరవం లభిస్తుందని రఘు వివరించారు.**సేవా కార్యక్రమాల్లో అగ్రగామి:** కేవలం ఉద్యోగాలే కాకుండా, సహాయ చారిటబుల్ సొసైటీ ద్వారా ఉచిత ఆరోగ్య శిబిరాలు, అన్నదానం మరియు అంబులెన్స్ సేవలను కూడా రఘు నిర్వహిస్తున్నారు. సమాజంలో ఎవరూ ఒంటరి వారు కాదని, వారికి తోడుగా "సహాయ" ఎప్పుడూ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. నిరుద్యోగులు, ముఖ్యంగా కష్టపడే తత్వం ఉన్న మహిళలు మరియు పురుషులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. తాడూరి సంపత్ సీనియర్ జర్నలిస్ట్



# ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 7:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నీ ప్రభుత్వం విప్ గాలి నియమించిన సందర్భంగా సుక్క శ్రవణ్ కుమార్ ి అడ్వకేట్ ఆధ్వర్యంలో ిసిరిపురం డా బి ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు , వార్డు మెంబెర్స్ శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు .అనంతరం ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సిరిపురం గ్రామంలో ఏప్రిల్ 14 న భారత రత్నా బాబా సాహెబ్ డా బి ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా అట్టి కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిరిగిరెడ్డి నర్సిరెడ్డి వార్డు మెంబెర్స్ గాదె యాదగిరి ,గాదె శంకరయ్య మామిడి పెంటయ్య , బల్గురి రమేష్ , గాదె రమేష్ , సురేష్ , అరవింద్ ,నంది పాటి అనిల్ మణి , చంద్రశేఖర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

తొలి అక్షరం

బుధవారం 08 ఏప్రిల్ 2026

# ఎమ్మార్పీఎస్ నాయకుని పరామర్శించిన దైద. రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 7:** కేతేపల్లి మండలం కాసనగోడు గ్రామానికి చెందిన లిఎమ్మార్పీఎస్ నాయకుడు బొజ్జ శంకర్ బాబు అనారోగ్యంతో నకిరేకల్ శ్రీ వేద హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకున్న దైద రవీందర్ గారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

# రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో అధికారులకు సన్మాన కార్యక్రమం





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 7:** రామన్నపేట ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు చేయాలని రామన్నపేట సాధన సమితి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు ఈ ప్రాంతం యొక్క భౌగోళిక పరిస్థితులు భావితరాలకు ఆదర్శంగా ఉండే నియోజకవర్గంగా చరిత్రలో నిలిచిన ఈ ఈ ప్రాంత చరిత్రను వివరిస్తూ అధికారులుగా వారి యొక్క సహకారం ఉండాలని సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది. నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాత నియోజకవర్గమైన రామన్నపేట ను పరిగణలోకి తీసుకోవాలని నియోజకవర్గానికి కావలసిన అన్ని వనరులు. అన్ని రకాల ఆఫీసులు ఉన్నాయి. నియోజకవర్గ ఏర్పాటుకు మండలంలో ఉన్న అన్ని రకాల అధికారుల సహకారం కూడా అవసరం తప్పకుండా ఉంటుంది ప్రభుత్వానికి నివేదిక ప్రభుత్వ అధికారులు మాత్రమే ఇవ్వవలసి ఉంటుంది వారి సహకారం తప్పకుండా ఉండాలని ఒకప్పుడు రామన్నపేట నియోజకవర్గం లో ఎంతోమంది గొప్ప నాయకులు అధికారులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారని. ఈ ప్రాంతం యొక్క భౌగోళిక పరిస్థితులు ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను ఈ ప్రాంతంలో ఉన్న మౌలిక సదుపాయాలను చక్కబెట్టి చరిత్రలో నిలిపిన మేధావులు నియోజకవర్గంలో నిలిచారని వారి బాటలో నడవాలంటే రామన్నపేట ను ప్రత్యేక నియోజకవర్గగా ఏర్పడితే అభివృద్ధికి కావలసిన వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయని రామన్నపేట నియోజకవర్గ ఏర్పాటుకు అధికారుల అవసరం తప్పకుండా ఉండాలని నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో రామన్నపేట సీఐ ఎన్ వెంకటేశ్వర్లుకు రామన్నపేట ఎస్సై డి నాగరాజుకు రామన్నపేట చరిత్రను వివరిస్తూ వారి యొక్క సహకారం ఉండాలని వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి. లింగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎస్.కె చాంద్ ఎర్ర రమేష్ గౌడ్నియోజకవర్గ సాధన సమితి నాయకులు వర్తక వ్యాపార సంఘం నాయకులు పోతరాజు. శంకరన్న పిఆర్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు వరికల్ గోపాల్ టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్ తెలంగాణ ఉద్యమ నాయకులు రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదన్న దళిత రత్న అవార్డు గ్రహీత తెలంగాణ ఉద్యమకారులు గడ్డం యాదగిరి తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ నకిరేకంటి అశోక్ బిజెపి మండల నాయకుల తెలంగాణ ఉద్యమ నాయకులు ఏలూరు రవి బీఎస్పీ మండల అధ్యక్షులు నకిరేకంటి. నరేష్సాధన సమితి నాయకులు పెండం. రవీందర్ బర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జంక్షన్ నుండి చర్చ్ జంక్షన్ వరకు రోడ్డు వెడల్పు

**వరద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే నాయిని..**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరద ప్రభావంతో కుటుంబ సభ్యుడిని కోల్పోయిన బాధిత కుటుంబానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అండగా నిలిచారు.మంగళవారం (07/04/2026) రోజున 57వ డివిజన్ పరిధిలోని టీవీ టవర్ కాలనీలో నివసించే బాధిత కుటుంబాన్ని ఆయన స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించారు.గత నవంబర్ నెలలో కురిసిన అకాల వర్షాల కారణంగా జరిగిన వరదలో పాక శ్రీనివాస్ ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి మృతి చెందిన విషయం తెలిసిందే ఈ విషాద ఘటనపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాయిని,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లారు.ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించగా,ఆ మొత్తానికి సంబంధించిన చెక్కును నేడు బాధిత కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు. క్లిష్ట సమయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తానని ఎమ్మెల్యే నాయిని హామీ ఇచ్చారు.అవసరమైతే మరింత సహాయం అందించేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని తెలిపారు.అనంతరం మాట్లాడుతూ...26 కోట్ల రూపాయలతో అంబేద్కర్ జంక్షన్ నుండి చర్చ్ జంక్షన్ వరకు రోడ్డు వెడల్పుతో పాటు నాలుగు జంక్షన్ లను కూడా ఆధునికరించనున్నారు అని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్,సీనియర్ నాయకులు బంక సంపత్ కుమార్ యాదవ్,బంక సరళ,స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు,కాలనీ ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ భవన్ ఎదుట కార్మికుల ధర్నా

**సర్వీస్ నిబంధనలు అమలు చేయాలి**

**లేకపోతే సమ్మెకు సిద్ధం!**

**వరంగల్లో వేలాది కార్మికులతో మహాధర్నా**

**కనీస వేతనాలు,రెగ్యులర్ ఉద్యోగాల కోసం ఆందోళన**

**డిమాండ్లు నెరవేర్చకపోతే ఏప్రిల్ 8 నుంచి సమ్మె హెచ్చరిక**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న విద్యుత్ కార్మికులకు సర్వీస్ నిబంధనలు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది కార్మికులు వరంగల్లో మహాధర్నా నిర్వహించారు.సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. వరంగల్ లోని టీజీఎన్ పీడీసీఎల్ కార్యాలయం ఎదుట విద్యుత్ ఆర్టిసన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్పీడీసీఎల్ చైర్మన్ సికిందర్, కన్వీనర్లు హెచ్. శ్రీకాంత్, దమ్మ రవీందర్, అటికేటి రవీందర్ నేతృత్వం వహించారు. భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ, కార్మికులకు వర్తించే ఏపీఎస్ఈబీ సేవా నియమాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్పాట్ బిల్లర్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి, వారిని శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని కోరారు.ఎలక్ట్రిసిటీ సెక్టర్ లో పనిచేస్తున్నటువంటి ఆర్టిసన్ కార్మికులకు 1947 బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ అమలు చేయడం జరిగినది అని ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్ ఉండాలి కావున ఆర్టిసన్ కార్మికులందరి బేషరుతుగా కన్వారషన్ ఎ పి ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని,అదేవిధంగా టి జి ఎస్ పి డి సి ఎల్ కంపెనీ తరహాలో టి జి ఎన్ పి డి సి ఎల్ లో పనిచేస్తున్నటువంటి అన్మాండ్ కార్మికులను ఆర్టిసన్స్ గా గుర్తించాలని,అదేవిధముగా పీస్ రేట్ కార్మికులకు +గా చీూ. 11 ప్రకారం తగిన వేతనాలు కలిపించాలి వారు పేర్కొన్నారు.ఈ మహా ధర్నా కార్యక్రమం లో స్టేట్ జే ఏ సి చేర్మెన్ సతీష్ రెడ్డి కన్వీనర్ సాయిలు కన్వీనర్ చంద్రారెడ్డి కో చేర్మెన్ శ్రీధర్ గౌడ్ జాయింట్ సెక్రెటరీ అలీమ్ ఆర్గనైజషన్ సెక్రటరీ వెంకన్నా 327 జనరల్ సెక్రటరీ ఇనుగుల శ్రీధర్, 1104 సెక్రటరీ సాయిబాబా, టి ఆర్ వి కె ఎస్ అధ్యక్షులు జాన్సన్,1535 వజీర్, సి ఐ టి యు ఈశ్వర్ రావు, బి ఎం ఎస్ శశికుమార్,తదితర యూనియన్ నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# మండలాల అభివృద్ధికి నిధులు కేటాయించండి

- మహబూబ్ నగర్ ఎంపీ డికె అరుణకు వినతి పత్రం అందజేసిన మండల అధ్యక్షులు వర్ల అరవింద్ చారి



**తొలి అక్షరం/నందిగామ,ఏప్రిల్ 7:** మండలాలా అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలనీ పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ నీ జూబ్లీ హిల్స్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మండల అధ్యక్షులు వర్ల అరవింద్ చారి వివిధ గ్రామాల బిజెపి నాయకులు వారి గ్రామాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలని ఎంపీ డీకే అరుణ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ.... ఎంపీ ఎలక్షన్లలో షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండల నర్సప్పగూడ గ్రామం నుండి బిజెపికి అత్యధిక మెజార్టీ ఓట్లు వచ్చినట్టు ఎంపీ అరుణకి గుర్తు చేయడం జరిగింది. అలాగే ఇప్పటివరకు నందిగామ మండలంలో వివిధ గ్రామాలకు ఎంపీ నిధుల నుండి హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం సంతోషంగా భావిస్తున్నామని తెలిపారు. గ్రామానికి వెళ్లాలంటే వర్ష కలంలో ఎటు చూసినా వాగులు నిండుగా పడుతుండటం వల్ల గ్రామస్థులు రాకపోకలు సాగించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది. కనుక మా నర్సప్పగూడ గ్రామానికి వంతెనలు ఏర్పాటు చేసి ప్రజలకు మేలు చేయాలని కోరడం జరిగింది. అనంతరం ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.... త్వరలోనే మండలాలు పర్యటించి అన్ని సమస్యలను పరిష్కరిస్తాను. అలాగే మండలాలకు ఎక్కువ మొత్తంలో నిధులు విడుదల చేస్తానని పార్టీ కార్యకర్తలకు హామీ ఇవ్వడం జరిగింది. బి లక్ష్మణ్, అశోక్ గౌడ్, కృష్ణమోహన్ గుప్తా, వెంకటేష్, నర్సింహ గౌడ్, శివ చారి, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య , హేమంత్, రవి కుమార్, ప్రశాంత్, రాజశేఖర్, మల్లేష్ యాదవ్, వజ్రం, దయాసాగర్, రామారావు, మహేందర్, మహిపాల్ రెడ్డి. సత్యం, చంద్రమౌళి, సత్తయ్య, లింగం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆదరణ లేని పేదలకు కంటి చూపు**

**అందించడమే లక్ష్యం**

**రుద్రా ఫౌండేషన్ చైర్మన్ పేరం గోపికృష్ణ**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ, హైదరాబాద్ వారి సౌజన్యంతో రుద్రా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో హన్మకొండ హనుమాన్ నగర్ లో పి వి ఆర్ రెసిడెన్సి మైసమ్మ గుడి లేని హనుమాన్ టెంపుల్ ఎదురుగా పెగడపల్లి డబ్బాల దగ్గరలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.ఈ సందర్భంగా రుద్ర ఫౌండేషన్ చైర్మన్ పేరు గోపికృష్ణ మాట్లాడుతూ... రుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 60 మంది వాలంటీర్లతో కొనసాగుతుందని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని తెలియజేశారు. తదుపరి బ్లడ్ డొనేషన్ క్యాంపులు కూడా నిర్వహించే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు.గత నెలలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారుగా 80 మందికి పరీక్షల అనంతరం చికిత్స నిర్వహించడం జరిగిందని వారందరూ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.పెద్దలకు,వృద్ధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ఎంపిక చేసిన వారికి కంటిలో అద్దం (ఐ ఓ ఎల్) అమర్చే శస్త్ర చికిత్స తో పాటు భోజనం,వసతి సౌకర్యం ఉచితంగా శంకర కంటి ఆసుపత్రి- హైదరాబాద్ వారు సమకూర్చుటం జరుగుతుందని తెలిపారు.ప్రయాణ సౌకర్యం ఉచితంగా అంద చేస్తున్నారని,ఆసుపత్రికి వచ్చేటప్పుడు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి అదనంగా ఒక జత బట్టలు తెచ్చుకొనవలేనని తెలిపారు.ఒకసారి మీరు చికిత్స పొందిన తరువాత మీరు మీ ప్రక్కవారికి సమాచారం అందించి అవసరమైన వారిని కూడా శిబిరం వద్దకు తీసుకురావచ్చునని తెలిపారు.శంకర కంటి ఆసుపత్రి ద్వారా శస్త్ర చికిత్స చేయిం చుకున్నవారందరూ పునః పరీక్ష కొరకు అదే శిబిరం వద్దకు నిర్దేశించిన తేదిలో హాజరు కావలెనని,ఇతర వ్యాధులతో బాధపడు తున్నవారు, గుండె జబ్బులు,రక్తపోటు, న్యూరో, మధుమేహం, ఉబ్బసం వంటి వ్యాధి గ్రస్తులు,తప్పనిసరిగా అర్హులైన వైద్యుని ద్వారా శస్త్రచికిత్సకై అర్హత ధృవపత్రం తీసుకొని అవసరమైన మందులతో పాటు రావలెను. ఇంతకు ముందు ఆపరేషన్ చేయించుకున్నవారు పాత డిశ్చార్జి పత్రం తీసుకొని రావలెను.ఆపరేషన్ తరువాత డాక్టర్ సలహాలు - సూచనలు తప్పనిసరిగా పాటించవలెనని, ఆపరేషన్ తరువాత డాక్టర్ డిశ్చార్జి,మందులు నల్ల కళ్ళ అద్దాలు ఇవ్వబడును అని ఈ సందర్భంగా తెలిపారు.




# మీ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది... ఇక్కడి నుంచే ప్రారంభం

**ఇండో గ్లోబల్ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభం**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 07:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవసరం.అలాంటి సమగ్ర విద్యను అందిస్తూ తల్లిదండ్రుల విశ్వాసాన్ని పొందుతున్న విద్యాసంస్థగా ఇండో గ్లోబల్ స్కూల్ 3 ఎకరాల విస్తీర్ణంలో స్వచ్ఛమైన వాతావరణంలో షాద్నగర్ పట్టణంలో నిలుస్తోంది.ప్రతి పిల్లలో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని సమాజానికి ఉపయోగపడే గ్లోబల్ సిటిజన్స్గా తీర్చిదిద్దడం ఈ పాఠశాల లక్ష్యంగా పనిచేస్తోంది. CBSE సిలబస్ ఆధారంగా ఆధునిక విద్యా విధానాలను అమలు చేస్తూ, పాఠ్యాంశాలతో పాటు ప్రాక్టికల్ లెర్నింగ్, క్రియేటివిటీపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఇండియన్ విలువలతో కూడిన గ్లోబల్ ఎడ్యుకేషన్ను అందించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించే దిశగా కృషి జరుగుతోంది.అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం పర్యవేక్షణలో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించబడుతోందని పేర్కొన్నారు.అలాగే విద్యార్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సౌకర్యం కూడా కల్పించడం విశేషం.ఇక్కడ ప్రతి విద్యార్థి కేవలం చదవడమే కాదు,ఆలోచించడం, సృష్టించడం, నాయకత్వం వహించడం నేర్చుకుంటాడని యాజమాన్యం తెలిపింది.తమ పిల్లల భవిష్యత్తుకు ఉత్తమ విద్యను అందించాలని కోరుకునే తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ప్రస్తుతం అడ్మిషన్లు కొనసాగుతున్నందున ఆసక్తి గల తల్లిదండ్రులు వెంటనే సంప్రదించాలని పాఠశాల వర్గాలు తెలుపుతున్నాయి. మరిన్ని వివరాల కోసం ఈ నెంబర్లను 9121689898, 9121983838 సంప్రదించండి.కిషన్ నగర్.



# భవిష్యత్తులో కాలనీలకు వరద ముప్పు లేకుండా శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యం...

### అభివృద్ధి పనులు నాణ్యతగా,వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచన

### ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం..



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి :** గోపాలపురం కాలనీలకు వరద ముప్పు నివారణకు రూ.4 కోట్ల రూపాయలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ కావ్య,మేయర్ సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాలపురం ఊర చెరువు గట్టు ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో తెగిపోవడంతో గోపాలపురం పరిధిలోని పలు కాలనీలు తీవ్ర ముంపుకు గురైన విషయం తెలిసిందే.చెరువు గట్టు తెగిపోవడంతో భారీగా వచ్చిన వరద నీరు కాలనీల్లోకి చేరి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసింది.అనేక ఇళ్లలోకి నీరు చేరడంతో గృహోపకరణాలు దెబ్బతిన్నాయి.కాలనీలోని ప్రజలు భయాందోళనలకు గురై రోజులు గడిపిన పరిస్థితి ఏర్పడింది.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో గోపాలపురం చెరువు గట్టు వద్ద బలమైన రిటైనింగ్ వాల్ నిర్మించాలని నిర్ణయించగా, ఇందుకు సుమారు 4 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి నేడు వరంగల్ ఎంపీ కడియం కావ్య,నగర మేయర్ గుండు సుధారాణి లతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...గోపాలపురం ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజలకు మళ్లీ ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చెరువు గట్టు వద్ద బలమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టడం ద్వారా భవిష్యత్తులో వరద నీరు కాలనీల్లోకి చేరకుండా నివారించవచ్చని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు ఉన్నా వెంటనే గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ముఖ్యంగా వరదలు,ముంపు సమస్యలు తలెత్తే ప్రాంతాల్లో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజలకు భద్రత కల్పించడం కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించే దిశగా అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. గోపాలపురం ప్రాంత ప్రజలు భవిష్యత్తులో ముంపు భయం లేకుండా ప్రశాంతంగా జీవించేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాగరాజు గారు హామీ ఇచ్చారు.అలాగే చెరువు అక్రమనకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని గత పది ఏళ్లలో గత ప్రభుత్వం విలీన గ్రామాలని విస్మరిస్తూ అభివృద్ధికి ఆమడత దూరం పెడుతూ వారి సమస్యలు పరిష్కరించగా మా ప్రభుత్వం ఏర్పడ్డ రెండున్నర ఏళ్లలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకు వెళ్తున్నామని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరూ టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే రాబోయే కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి చేత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనతో పాటు తాగునీటి సమస్య కోసం 512 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని త్వరలో వాటి పనులు కూడా ప్రారంభం కాబోతున్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, కాలనీ వాసులు,స్థానిక ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.

---

# రాయికల్ రహదారికి 'మహర్దశ'..

### రూ. 12 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శ్రీకారం

### భూమి పూజ చేసి, జెసిబితో పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### గత ప్రభుత్వం నిర్లక్ష్యం

### వల్లే ప్రయాణికులకు ఇబ్బందులు

### రామేశ్వరం భక్తులకు తప్పనున్న తిప్పలు







**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 07:** నియోజకవర్గంలోని రాయికల్ నుంచి విట్యాల వరకు అత్యంత కీలకమైన రహదారి నిర్మాణానికి మోక్షం లభించింది. సుమారు 12 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న 9 కిలోమీటర్ల బీటీ రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంగళవారం భూమి పూజ నిర్వహించారు. రాయికల్ సర్పంచి జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయికల్ కమాన్ వద్ద వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ఎమ్మెల్యే స్వయంగా జెసిబితో పనులను ప్రారంభించారు. **అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే..** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్‌హెచ్ 44 నుంచి రాయికల్, రామేశ్వరం, జోగామ్మగూడ, విట్యాల, కంసాన్ పల్లి, భీమారం తదితర గ్రామాలకు ఇది ప్రధాన రహదారి అని పేర్కొన్నారు. ప్రసిద్ధి గాంచిన రామేశ్వరం దేవాలయానికి వచ్చే వేలాది మంది భక్తులు, స్థానిక ప్రజలు రహదారి సరిగ్గా లేక ఏళ్ల తరబడి అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కేవలం 'దంపుడు ఉపన్యాసాల'కే పరిమితమైందని, అభివృద్ధిని గాలికొదిలేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే ఈ రోడ్డు వేశారని, మళ్ళీ ఇప్పుడు తమ ప్రభుత్వంలోనే దీనికి మహర్దశ పట్టిందని ఆయన గుర్తు చేశారు. **కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం..** ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, ఆ తర్వాత ప్రజాప్రతినిధులందరూ కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. రహదారి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావడానికి కాంట్రాక్టర్లకు స్థానిక సర్పంచులు, నేతలు సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, ఫరక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కంసాన్పల్లి మాజీ ఎంపిటిసి శేఖర్, రామేశ్వరం సర్పంచ్ మానస సురేష్, అన్నారం సర్పంచ్ లావణ్య రామకృష్ణ, కడియాల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్, ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, కంసాన్పల్లి సర్పంచ్ గీత యాదయ్య, మాజీ సర్పంచులు ఆశన్న గౌడ్, పాండు నాయక్, కృష్ణయ్య, రాజు నాయక్, రాములు గౌడ్, పెంటయ్య, శివ, రాఘవేందర్ గౌడ్, సంపత్, పార్టీ నాయకులు ముబారక్, సీతారాం, గోపీనాయక్, మైనార్టీ నాయకులు సమద్, రాయికల్, రామేశ్వరం, అన్నారం, విట్యాల, కంసాన్పల్లి, కడియాల కుంట తదితర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

# ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే లక్ష్యం




### ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

### చించోడులో అవగాహన ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ స్రవంతి



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 07:** ప్రజలందరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని, రోగాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ స్రవంతి పిలుపునిచ్చారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం చించోడు గ్రామ వీధుల్లో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ స్రవంతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆవిర్భవించిన రోజును పురస్కరించుకొని ప్రతి ఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది టుగెదర్ ఫర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్ అనే ఇతివృత్తంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. చికిత్స కంటే ముందస్తు జాగ్రత్తలే మిన్న అని, ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తల సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఆరోగ్యమే మహాభాగ్యం, అయోడిన్ లేని ఉప్పు- ఆరోగ్యానికి ముప్పు, మత్తు పదార్థాలు మానుకో- జీవితం సుఖవంతం చేసుకో అంటూ నినాదాలు చేస్తూ గ్రామ ప్రజలను చైతన్య పరిచారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ.. సమతుల్య ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, రోజుకు 8 గంటల నిద్ర, తగినంత నీరు తాగడం వంటి చిన్న చిన్న మార్పుల ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని వివరించారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా, మెడిటేషన్ వంటివి అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, హైస్కూల్ పి.ఇ.టి చంద్రశేఖర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

---

## నేడు పులివెందులలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తొలి అక్షరం/పులివెందుల అర్బన్ ఏప్రిల్ 07:**-పులివెందుల పట్టణంలోని పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈఈ జగదీశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు సదాశివారెడ్డి హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపడుతున్నందున ఈ విద్యుత్ నిలిపివేత ఉంటుందని ఆయన పేర్కొన్నారు.పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈఈ జగదీశ్వర్ రెడ్డి కోరారు.

## అందరికీ అందుబాటులో వైద్య సేవలు

### - వైద్యుల సాయి చందన,వెంకటసుబ్బయ్యలు




**తొలి అక్షరం/చెన్నూరు ఏప్రిల్ 07:-** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాయని, అందరికీ అందుబాటులో వైద్య సేవలు కల్పిస్తున్నాయని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సాయి చందన, డాక్టర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం చెన్నూరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రజలు అధికంగా ఖర్చు చేస్తున్నారని, ప్రస్తుతం ప్రతి వ్యాధికి మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆరోగ్యంగా ఉండేందుకు ప్రజలు సరైన ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం భాగంగా చేపట్టిన ఈ ర్యాలీ చెన్నూరు పురవీధుల గుండా నిర్వహించారు. కార్యక్రమంలో పి.ఎస్.సి సీఈవో లక్ష్మీదేవి, హెచ్.ఇ లక్ష్మీదేవి, వెంకటమ్మ, పీహెచ్ఎన్ వరదమ్మ, ఎం.పి.హెచ్.ఈవో వెంకటరమణ, హెల్త్ సూపర్వైజర్ జె.సుబ్బరామయ్య, శణ్ముగం, రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ శ్రీదేవి, సభా అప్డేట్ ఆఫీసర్ మురళీధర్, వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో చిరుతపులి మృతి



**తొలి అక్షరం/ప్రొద్దుటూరు ఏప్రిల్ 07:-** దువ్వూరు మండలం చిన్నబాకరపురం గ్రామ సమీపంలో ఆశ్చర్యకరమైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి దగ్గరగా నీటికోసం వచ్చిన చిరుతపులిని ఊర కుక్కలు దాడి చేసి మృతి చెందించారు.స్థానికులు తెలిపినట్లుగా, కుక్కలు మోసుకున్న చిరుతపులి వెంట గ్రామానికి చేరుకోకముందే మృతి చెందింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు మృతి చెందిన చిరుతపులిని చూడటానికి తరలివచ్చారు.

## నేడు సర్పంచులు,కౌన్సిలర్లకు 'ఆత్మీయ సన్మానం'



**తొలి అక్షరం/పులివెందుల అర్బన్ ఏప్రిల్ 07:** పదవీకాలం పూర్తి చేసుకున్న సర్పంచులు,కౌన్సిలర్ల సేవలను గౌరవిస్తూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు పులివెందుల ఎస్ సి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు భారీ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది.గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలిచి,గ్రామాల మరియు పట్టణాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రజాప్రతినిధుల అమూల్యమైన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన సర్పంచులు,కౌన్సిలర్ల సేవలు అభినందనీయం అని జగనన్న ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ ఆత్మీయ కలయికకు నియోజకవర్గ పరిధిలోని సర్పంచులు, కౌన్సిలర్లు మరియు పార్టీ ముఖ్య నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఎంపీ అవినాష్ రెడ్డి కోరారు.

# గుండె చప్పుడు ఆగిపోనివ్వం

**- నాణ్యమైన సీపీఆర్ తో ప్రాణధాతలుగా మారుదాం**

**- శ్రీనివాస హార్ట్ సెంటర్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి శిక్షణా కార్యక్రమం ప్రారంభం**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్7:** ఆకస్మికంగా గుండె ఆగిపోయి కుప్పకూలిన వ్యక్తికి మనం చేసే చిన్న సాయం ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుంది.సరిగ్గా ఇదే లక్ష్యంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని శ్రీనివాస హార్ట్ సెంటర్ ఒక మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానానికి అండగా నిలబడదాం అనే నినాదంతో సామాన్యులను సైతం ప్రాణదాతలుగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించింది. **అర దశాబ్ద కాలంగా నిరంతర కృషి:** శ్రీనివాస హార్ట్ సెంటర్ మరియు ఫౌండేషన్ గత 1999 నుంచి కమ్యూనిటీ కార్డియాలజీలో చురుగ్గా ఉంటూ, 2009 నుంచి సామాన్య ప్రజలకు సీపీఆర్ (సీపీఆర్) పై అవగాహన కల్పిస్తోంది.గత ఏడాది 'ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా' ద్వారా పాఠశాల విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించగా నేడు ఆ ప్రస్థానం జాతీయ స్థాయి ప్రచారంగా రూపుదిద్దుకుంది. **అత్యాధునిక పద్ధతుల్లో శిక్షణ:** కేవలం మాటలతో కాకుండా అంతర్జాతీయ విద్యా మార్గదర్శకాలకు అనుగుణంగా 'క్యూ-సీపీఆర్' మ్యాన్కిన్లు, ఏఈడీ ట్రైనర్లను ఉపయోగించి ఇక్కడ శిక్షణ ఇస్తున్నారు. దీనివల్ల శిక్షణ పొందే వ్యక్తి ఎంత బలంగా ఎంత వేగంగా ఛాతీపై ఒత్తిడి తీసుకురావాలో ప్రాక్టికల్‌గా నేర్చుకునే అవకాశం ఉంటుంది. **సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన:** రానున్న ఏడాది పొడవునా ఈ ప్రచార కార్యక్రమం నిరంతరాయంగా సాగనుంది. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల సిబ్బంది. పాఠశాల, కళాశాల విద్యార్థులు,ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు. పోలీసు యంత్రాంగం, కోర్టులు, బ్యాంకులు, రైల్వే మరియు ఆర్టీసీ సిబ్బంది. ప్రతి కుటుంబంలోని సభ్యులకు ఈ ప్రాణ రక్షణ విద్యలో శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మృత్యువు ముంగిట ఉన్న వారికి ప్రాణం పోసే ఈ విద్య ప్రతి ఇంట్లోనూ ఒకరికి తెలిసి ఉండాలని తద్వారా ఆకస్మిక గుండెపోటు మరణాలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆకతాయిల ఆగడాలపై 'షీటీమ్స్' ఉక్కుపాదం

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), ఏప్రిల్7:** జిల్లాలో మహిళలు, యువతుల రక్షణకు పెద్దపీట వేస్తున్నామని, వారికి వేధింపులు లేని సురక్షిత వాతావరణాన్ని కల్పించడమే పోలీసు యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ స్పష్టం చేశారు.మంగళవారం ఆయన చుంచుపల్లిలోని షీ టీమ్స్, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏహెచ్టియూ) కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్స్ పనితీరుపై ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: వేధింపులకు చరమగీతం: ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ఫోన్ల ద్వారా వేధింపులు లేదా బ్లాక్ మెయిలింగ్‌కు గురయ్యే మహిళలు భయపడకుండా 8712682131 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. **గోప్యతకు హామీ:** ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, నేరస్థుల వివరాలు సేకరించి తక్షణమే కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, అవసరమైతే కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. **మఫ్టీలో పహారా:** బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థలు మరియు జనాలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో షీ టీమ్స్ సభ్యులు మఫ్టీ దుస్తుల్లో సంచరిస్తూ నిరంతరం నిఘా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. **మానవ అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం:** మానవ అక్రమ రవాణా (ఏహెచ్టియూ) విభాగం బాధ్యతలపై ఎస్పీ దిశానిర్దేశం చేస్తూ వెట్టిచాకిరీ, అవయవాల విక్రయం, బాల్య వివాహాలు వంటి అమానవీయ ఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఈ సామాజిక రుగ్మతలపై విస్తృత అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఎస్సై లక్ష్మణ్,ఏఎస్సై నాగయ్య,షీ టీమ్ సభ్యులు మల్లికాంబ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాభవాని తండాలో 'స్థల' ఎక్కడ తండాల మధ్య 'నీటి' యుద్ధం జీపీ భవనం ఎక్కడ?

**- పీన్యా వర్సెస్ రామోజీ, భగ్న తండాలు!**

**భవన నిర్మాణ స్థలంపై రచ్చ..**

**చిలికి చిలికి గాలివానగా మారిన వివాదం**

**రహదారిపై ట్రాక్టర్ల అడ్డగింత..**

**తాగునీటి పైపులైన్ల ధ్వంసం!**

**జీపీ సిబ్బందిపై దౌర్జన్యం..**

**పోలీసులకు, ఎంపీవోకు ఫిర్యాదు**

**క్షేత్రస్థాయిలో ఎస్సై రమేష్ బాబు, ఎంపీవో పద్మ విచారణ**

**ఎమ్మెల్యే చొరవతోనే 'సయోధ్య'..**

**ఎదురుచూస్తున్న తండావాసులు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 7:** నెల్లికుదురు,మండల కేంద్రంలోని దుర్గాభవాని తండా గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ స్థలం వ్యవహారం ఇప్పుడు మూడు తండాల మధ్య చిచ్చు రేపింది. "భవనం మా తండాలో ఉండాలంటే.. మా తండాలోనే ఉండాలి" అనే పంతం కాస్తా లిభగ్న తండా, రామోజీ తండా, పీన్యా తండాలి వాసుల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు సాగాల్సిన చోట, తండాల మధ్య నెలకొన్న 'స్థల' యుద్ధం ప్రభుత్వ ఆస్తుల ధ్వంసానికి దారితీయడం స్థానికంగా కలకలం రేపుతోంది. **వివాదం నేపథ్యం ఇదీ..** ప్రస్తుతం దుర్గాభవాని పంచాయతీ పీన్యా తండాలో తాత్కాలికంగా కొనసాగుతోంది. శాశ్వత భవనాన్ని అక్కడే నిర్మించాలని పీన్యా తండావాసులు పట్టుబడుతున్నారు. అయితే, మూడు తండాలకు ప్రధాన కేంద్రంగా ఉండి అందరికీ అనుకూలంగా ఉంటుందని భావించి అధికారులు రామోజీ తండా వద్ద ఇటీవల భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. నాటి నుండి ఇరు వర్గాల మధ్య లొల్లి మొదలైంది. గతంలోనే దుర్గాభవాని జీపీ వద్ద ట్రాక్టర్లు అడ్డుపెట్టి రామోజీ, భగ్న తండావాసులను వెళ్లకుండా అడ్డుకున్న సంఘటనలు చోటుచేసుకున్నాయి. **మంగళవారం పరాకాష్టకు చేరిన కక్షలు..** భవన నిర్మాణ స్థలంపై ఉన్న కోపం కాస్తా సామాన్యుల తాగునీటిపై పడింది. మంగళవారం కొందరు దుండగులు గ్రామానికి నీరందించే ప్రధాన పైపులైన్లను పగలగొట్టడంతో తండావాసులు చుక్కనీరు లేక అల్లాడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై రమేష్ బాబు, మండల పంచాయతీ అధికారిణి (ఎంపీవో) పద్మ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరమని వారు హెచ్చరించారు. **సిబ్బందిపై దౌర్జన్యం: సర్పంచ్ వీరన్న ఆగ్రహం** ఈ గొడవలో జీపీ సిబ్బందిపై దౌర్జన్యం జరగడంపై సర్పంచ్ లిభూక్య వీరన్నలి తీవ్రంగా మండిపడ్డారు. నూతన భవన స్థలం విషయంలో ఉన్న కక్షను మనసులో పెట్టుకొని, ఇలా తాగునీటి పైపులు పగలగొట్టడం, సిబ్బందిపై దౌర్జన్యానికి దిగడం సరైన పద్ధతి కాదన్నారు. "భవన నిర్మాణం ఎక్కడ అన్నది పక్కన పెడితే, ప్రజల దాహార్తిని తీర్చే పైపులను ధ్వంసం చేయడం అమానుషం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న తనపై దౌర్జన్యం చేశారని జీపీ సిబ్బంది బాలాజీ అధికారుల వద్ద వాపోయారు **.పరిష్కారం ఎమ్మెల్యే చేతుల్లోనే!** తండాల మధ్య నెలకొన్న ఈ వైషమ్యాలు మరింత పెరగకముందే స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు వచ్చి వెళ్తున్నా క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారం కావడం లేదని, ఎమ్మెల్యే చొరవ తీసుకుని ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదిరిస్తేనే ఈ వివాదానికి 'ఫుల్ స్టాప్' పడుతుందని దుర్గాభవాని తండా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఆదర్శ విద్యాలయం కేశంపేట్ పాఠశాలలో ఆంగ్ల ఫెస్ట్ ఘనంగా నిర్వహణ

**ఇలాంటి ఫెస్ట్‌లు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి.**

**ఆంగ్ల భాషపై పట్టు సాధించడానికి ఇవి మంచి వేదికలు**

**తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కేశంపేట్ మాజీ జెడ్పిటిసి**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 07:** ఆదర్శ విద్యాలయం కేశంపేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి గారి ఆధ్వర్యంలో మరియు ఈఈఎల్ఎల్ వ్యవస్థాపకులు వెంకట్ పాల్గొన్న ఆంగ్ల ఫెస్ట్ కార్యక్రమాన్ని విద్యార్థుల ఉత్సాహం నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల ఆసక్తిని పెంపొందించడం, వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆంగ్లంలో స్కిట్స్, పాటలు మరియు నృత్య ప్రదర్శనలు అందించి అందరినీ ఆకట్టుకున్నారు. ఆంగ్ల భాషలోనే నిర్వహించిన ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తాండ్ర విశాల మాట్లాడుతూ "ఇలాంటి ఫెస్ట్‌లు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి. ఆంగ్ల భాషపై పట్టు సాధించడానికి ఇవి మంచి వేదికలు" అని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం చివర్లో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసి అభినందించారు. ఈ ఆంగ్ల ఫెస్ట్ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ విజయవంతంగా ముగిసింది

# బీసీల ఆత్మగౌరవ గెలుపు.. కాంగ్రెస్ నిర్ణయం చారిత్రాత్మకం: మర్ధ హరికృష్ణ

**బీసీల ఆత్మగౌరవ కేతనం.. కాంగ్రెస్ నియామకాలు సామాజిక మర్ధ హరికృష్ణ**

**ఇనుగుర్తి నేతలకు జిల్లా పదవుల పట్టాభిషేకం.. సామాజిక సమతుల్యతకు కాంగ్రెస్ సరికొత్త బాట**

**బడుగుల గొంతుకకు దక్కిన గౌరవం" నియామకాలపై సర్వత్రా హర్షాతిరేకాలు**

**అధిష్టానం నిర్ణయంతో మండలం నుంచి జిల్లా స్థాయికి ఎదిగిన కీలక నాయకత్వం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి, ఏప్రిల్ 7:** మహబూబాబాద్ జిల్లా రాజకీయ యవనికపై ఇనుగుర్తి మండలం తన సత్తా చాటింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన జిల్లా కమిటీలో స్థానిక నాయకులకు కీలక బాధ్యతలు దక్కడం పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపింది. సామాజిక సమీకరణాలను తూచ తప్పకుండా పాటిస్తూ, బీసీ వర్గాలకు పెద్దపీట వేయడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా లిబైరు అశోక్ గౌడ్, కార్యదర్శిగా లిలికాలేరు శివాజీ, మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా లిలిచిన్నాల కట్టయ్యలి నియమితులయ్యారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ఈ నియామకాలు మరోసారి నిరూపించాయి. **తొలి అక్షరం రిపోర్టర్ తో మర్ధ హరికృష్ణ ముఖాముఖి:** ఈ నియామకాల నేపథ్యంలో ఇనుగుర్తి మండల బీసీ అధ్యక్షుడు లిమర్ధ హరికృష్ణ "తొలి అక్షరం" రిపోర్టర్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూలి భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేశారు బీసీల సంక్షేమం అంటే కేవలం పథకాలు ఇవ్వడం కాదు.. వారిని రాజకీయంగా ఎదిగేలా చేయడం. నేడు జిల్లా కమిటీలో ఇనుగుర్తి నాయకులకు స్థానం కల్పించి, కాంగ్రెస్ పార్టీ బీసీల ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తున నిలబెట్టింది. పదవుల పంపకంలో కాంగ్రెస్ ప్రదర్శించిన సామాజిక న్యాయం చారిత్రాత్మకం. బడుగు, బలహీన వర్గాల గుండెచప్పుడు కాంగ్రెస్ అని ఈ నిర్ణయం మరోసారి చాటిచెప్పింది. ఇలాంటి గుర్తింపుతో కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారు.అని ఆయన కొనియాడారు.

# అభాగ్యులకు భరోసా.. ఆపదలో అండగా 'ముఖ్యమంత్రి సహాయ నిధి'

**రామన్నగూడెంలో ఐదుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాలతో ముమ్మరంగా సేవా కార్యక్రమాలు**

**పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ఆకుతోట సతీష్, జగదీష్ గౌడ్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి, ఏప్రిల్ 7:** నెలకుదురు మండల కేంద్రంలోని రామన్నగూడెం గ్రామంలో అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్ ) ఒక సంజీవనిలా మారిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిఆకుతోట సతీష్, వార్డు సభ్యులు లిలిచీకటి జగదీష్ గౌడ్‌లి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే లిడాక్టర్ భూక్య మురళి నాయక్‌లి ప్రత్యేక చొరవతో మంజూరైన చెక్కులను మంగళవారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని రామన్నగూడెంలో ఐదుగురు లబ్ధిదారులకు వారు అందజేశారు. **అండగా నిలిచిన ఆర్థిక సాయం:** గ్రామానికి చెందిన ఎడ్ల రామస్వామికి అత్యధికంగా రూ. 52,000 మంజూరు కాగా, రావుల రాజుకు రూ. 25,000, మల్యాల సయిదమ్మకు రూ. 25,000, మల్లికంటి జయమ్మకు రూ. 21,500 మరియు భూతం మంజులకు రూ. 20,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆకుతోట సతీష్ మాట్లాడుతూ "నిరుపేదలు అనారోగ్యం బారిన పడితే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా కుప్పకూలిపోతుంది. అటువంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం వారికి కొండంత అండగా నిలుస్తోంది. గతంలో దరఖాస్తు చేస్తే చెక్కులు రావడానికి నెలల సమయం పట్టేది, కానీ నేడు ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ గారి సహకారంతో యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరవుతున్నాయి.పైసా ఖర్చు లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల చేతికే ఈ సహాయం అందుతోంది. వైద్యం కోసం అప్పుల పాలవుతున్న సామాన్యులకు ఈ మొత్తం ఎంతో ఊరటనిస్తుంది. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద బిడ్డకూ మెరుగైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం. రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలను ప్రతి ఇంటి గడపకూ చేరవేస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వ సాయం అందుకున్న లబ్ధిదారులు తమ కష్టకాలంలో ఆదుకున్న ఎమ్మెల్యే మురళి నాయక్ కు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పంపిణీలో గ్రామ కాంగ్రెస్ నాయకులు రావుల సతీష్, కొరిశెట్టి వెంకన్న, ఆకుతోట ప్రభాకర్, పాశం కొంరయ్య, కనకం మల్లయ్య, మల్యాల శ్రీనివాస్, పాశం వెంకన్న, వల్లపు రఘుపతి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# డేవిడ్ వార్నర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు



ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మాజీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ పీకల దాకా మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. సిడ్నీలోని మౌబ్రా ప్రాంతంలో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న వార్నర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వెంటనే స్థానిక స్టేషన్‌కు తరలించారు. ఆస్ట్రేలియాలో అనుమతించిన దానికంటే దాదాపు రెట్టింపు స్థాయిలో మద్యం సేవించి అతడు డ్రైవింగ్ చేసినట్లు బ్రీత్ అనలైజర్ పరీక్షలో తేలింది. తప్పతాగి కారు నడుపుతూ ఆస్ట్రేలియా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను అతడిపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడేందుకు వెళ్లిన వార్నర్, మే నెలలో జరిగే కోర్టు విచారణకు హాజరుకావాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాల్లో డేవిడ్ భాయ్ గా విశేష ప్రజాదరణ పొందిన వార్నర్ ఇలా తాగి పట్టుబడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. సోషల్ మీడియాలో టాలీవుడ్ పాటలకు డ్యాన్సులు చేస్తూ ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఈ స్టార్ ఆటగాడు, ఇప్పుడు ఏకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో అరెస్టై పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కడం క్రీడా వర్గాల్లో సంచలనంగా మారింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏప్రిల్ 5వ తేదీ ఆదివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో మలబార్ రోడ్డులో ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఆపి ఆకస్మికంగా తనిఖీలు చేస్తున్నారు. అదే సమయంలో అటుగా వచ్చిన ఒక వ్యాన్ తనిఖీ కేంద్రానికి కొద్దిగా దూరంలోనే ఆగిపోయింది. దీనిని గమనించిన పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని వాహనంలో ఉన్న 39 ఏళ్ల వార్నర్‌కు బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో అతను పరిమితికి మించి మద్యం తాగినట్లు పాజిటివ్ ఫలితం వచ్చింది. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్న అధికారులు మౌబ్రా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ నిర్వహించిన మరో పరీక్షలో అతని రక్తంలో 0.1 శాతం ఆల్కహాల్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. చట్ట ప్రకారం ఇది నేరం కావడంతో అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసు నమోదు చేశారు.

# సీఎస్‌కేలో పెను మార్పులు తప్పవా?

ఐపీఎల్ 2026 సీజన్‌లో పాత వైభవానికి దూరమైన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్రస్తుతం అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇటీవల రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ( తో జరిగిన మ్యాచ్‌లో ఎదురైన ఘోర పరాజయం జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో, తదుపరి మ్యాచ్‌లో జట్టును తిరిగి విజయాల బాట పట్టించేందుకు యాజమాన్యం, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ భారీ మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రధానంగా దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీ కీలక బాధ్యతల్లో కనిపించనుండగా, 'బేబీ ఏబీ'గా పిలవబడే డెవాల్డ్ బ్రెవిస్ తుది జట్టులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆర్సీబీతో జరిగిన పోరులో సీఎస్‌కే బ్యాటింగ్ మరియు బౌలింగ్ విభాగాల్లో పూర్తిగా విఫలమైంది. ప్రత్యర్థి జట్టు భారీ స్కోరు సాధిస్తున్నా బౌలర్లు కట్టడి చేయలేకపోయారు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో సీఎస్‌కే బౌలింగ్ దారుణంగా ఉంది. బ్యాటింగ్‌లో కూడా టాపార్డర్ విఫలమవ్వడం జట్టును పతనం అంచుకు తీసుకెళ్లింది. ఈ పరాజయంపై సోషల్ మీడియాలో అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని మ్యాచ్‌లుగా ధోనీ కేవలం బ్యాటింగ్‌కు మాత్రమే పరిమితమవుతున్నారు. అయితే, జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ధోనీ అనుభవం అవసరమని యాజమాన్యం భావిస్తోంది. మైదానంలో వ్యూహరచనలో కెప్టెన్ రుతురాజ్‌కు ధోనీ మరింత చురుగ్గా సహకరించనున్నారు. ముఖ్యంగా ఫీల్డ్ సెట్టింగ్, బౌలింగ్ మార్పుల విషయంలో ధోనీ మార్క్ నిర్ణయాలు తదుపరి మ్యాచ్‌లో కనిపిస్తాయని సమాచారం. ధోనీ ఫిట్‌నెస్‌పై కొన్ని అనుమానాలు ఉన్నప్పటికీ, జట్టును గట్టెక్కించేందుకు ఆయన సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్ ప్రస్తుతం సీఎస్‌కే బెంచ్‌కే పరిమితమయ్యాడు. కానీ, మిడిలార్డర్ విఫలమవుతుండటంతో అటాకింగ్ బ్యాటర్ అవసరమని జట్టు భావిస్తోంది. బ్రెవిస్ తనదైన శైలిలో సిక్సర్ల వర్షం కురిపించగలడు. ముఖ్యంగా స్పిన్నర్లను ఎదుర్కోవడంలో అతని సామర్థ్యం జట్టుకు అదనపు బలంగా మారుతుంది. విదేశీ ఆటగాళ్ల కోటాలో ఒకరిని తప్పించి బ్రెవిస్‌ను తుది జట్టులోకి తీసుకునే యోచనలో కోచ్ ఫ్లెమింగ్ ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.







# నటితో క్రికెటర్ అర్షదీప్ సింగ్ డేటింగ్!

ఐపీఎల్ 2026లో టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ పంజాబ్ కింగ్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. తాజాగా తన వ్యక్తిగత జీవితంతో అర్షదీప్ వార్తల్లో నిలిచాడు. క్రికెటర్ ఒక అమ్మాయి చేయి పట్టుకున్నట్లు కనిపిస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొంతమంది అభిమానులు చేతిపై టాటూ, గోళ్లపై ఉన్న ఆర్ట్ గుర్తించి, ఆమె మరెవరో కాదు సమ్రీన్ కౌర్ అని చెబుతున్నారు. ఇక అది మొదలుకుని అర్షదీప్, సమ్రీన్ ప్రేమలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. అర్ష్‌దీప్ సింగ్ షేర్ చేసిన ఫోటోలలో తను ఒక అమ్మాయి చేయి పట్టుకున్నాడు. కానీ అందులో ఆమె ముఖం కనిపించడం లేదు. అమ్మాయి చేతిపై చిన్న టాటూ మాత్రం ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే అభిమానులు ఈ టాటూతో అమ్మాయి ఎవరని గుర్తించారు. ఆమె పంజాబీ నటి సమ్రీన్ కౌర్ అని చెబుతున్నారు. క్రికెటర్ ఫోటోలో అమ్మాయి చేతిపై ఉన్న టాటూ, చేతిపై ఉన్న టాటూ ఒకేలా ఉన్నాయని అంటున్నారు. ఆ తర్వాత సమ్రీన్ కౌర్ మ్యాచ్‌లు చేసేందుకు స్టేడియానికి రాగా.. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆమె స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో ఫొటోలు షేర్ చేసింది.

# రాజస్థాన్, ముంబై మ్యాచ్‌కు ఆటంకం..

ఐపీఎల్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థార్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మధ్య గౌహతి వేదికగా జరగాల్సిన మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభం కానుంది. షెడ్యూల్ ప్రకారం 7 గంటలకే టాస్ వేయాల్సి ఉండగా.. వర్షం ఆటంకం కలిగిస్తోంది. గౌహతిలో గత మూడు గంటల నుంచి వర్షం పడుతోంది.సాయంత్రం 4.30 గంటల నుంచే చిన్నపాటి వర్షం మొదలైంది. దాంతో మైదానాన్ని పూర్తిగా కవర్లతో కప్పేసారు. వర్షం ఆగితేనే ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. లేకుంటే టాస్ పడకుండానే రద్దయ్యే ప్రమాదం పొంచి ఉంది. కనీసం ఐదు ఓవర్ల ఆటను నిర్వహించేందుకు కటాఫ్ టైమ్ 10.56 గంటలుగా నిర్ణయించారు. అప్పటి వరకు అంపైర్లు వేచి చూడనున్నారు. కనీసం 5 ఓవర్ల ఆట సాధ్యమైతేనే మ్యాచ్ ఫలితాన్ని తేల్చనున్నారు. లేదంటే రద్దు చేసి ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయిస్తారు.సోమవారం కోల్‌కతా నైట్‌రైడర్స్, పంజాబ్ కింగ్స్ మధ్య కోల్‌కతా వేదికగా జరగాల్సిన మ్యాచ్‌కు వర్షార్పణమైన సంగతి తెలిసిందే. వరుసగా రెండు మ్యాచ్‌లకు వర్షం అంతరాయం కలిగించడంతో ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. 13 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐపీఎల్‌లో శుభారంభం అందుకున్న ముంబై ఇండియన్స్.. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో ఓటమిపాలైంది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఎలాగైన విజయం సాధించి మళ్లీ విజయాల బాట పట్టాలనే కసితో ముంబై ఇండియన్స్ ఉంది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించి జోరు మీద ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిచి హ్యాట్రిక్ విక్టరీ కొట్టాలని భావిస్తోంది.

# జట్టులో చేరనున్న మిచెల్ స్టార్క్



ఈ ఐపీఎల్ సీజన్ లో ఇప్పటివరకు బోణీ కొట్టని జట్లు అంటూ ఏవైనా ఉన్నాయంటే అవి చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్. ఈ రెండు జట్లు కూడా ఆడిన మ్యాచ్ లన్నీ ఓడిపోయాయి. చెన్నై మూడు, గుజరాత్ రెండింట్లో పరాజయం పాలయ్యాయి. తమ ప్రత్యర్థులకు రెండేసి చొప్పున పాయింట్లను ధారదాత్తం చేశాయి. ఈ వరుస ఓటములు చెన్నై సూపర్ కింగ్స్ ను మాత్రం తీవ్రంగా ఇబ్బంది పెట్టాయి. హేటర్స్ కు ట్రోలింగ్ స్టఫ్ ను అందించాయి. ఈ పరిస్థితుల మధ్య ఈ రెండు జట్లనూ ఎదుర్కొనబోతోంది ఢిల్లీ కేపిటల్స్. దెబ్బతిన్న పులుల్లా ఉన్న గుజరాత్, చెన్నైతో ఈ నెల 8, 11 తేదీల్లో మ్యాచ్ లను ఆడాల్సి ఉంది. 18న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీకొట్టబోతోంది. ఇప్పుడీ మూడు మ్యాచ్ లకు కూడా స్టార్ పేస్ బౌలర్ మిఛెల్ స్టార్క్ దూరం అయ్యాడు. ఇప్పటివరకు ఆడిన రెండింట్లోనూ నెగ్గి దూకుడు మీదున్న ఢిల్లీ కేపిటల్స్.. తన జైత్రయాత్రను కొనసాగించాలంటే స్టార్క్ అవసరం ఎంతైనా ఉంది. ఈ స్టార్ ఆటగాడు మరో మూడు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడని తెలుస్తోంది. భుజం, మోచేతి గాయాల నుంచి ఆస్ట్రేలియాలో ట్రీట్మెంట్ తీసుకున్నాడు. అక్కడే కోలుకుంటోన్నాడు. ఇప్పటివరకు జట్టుతో కలవలేదు కూడా. అత్యంత కీలకమైన ఈ మూడు మ్యాచ్ లకూ ఈ స్టార్ బౌలర్ సేవలను జట్టు కోల్పోనుంది. మిచెల్ స్టార్క్ ఈ సీజన్‌లో ఏదో ఒక సమయంలో జట్టుతో చేరతాడని ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం ఆశాభావంతో ఉంది. ఈ ఎడమచేతి వాటం బౌలర్ లేనప్పటికీ అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది. బౌలింగ్ యూనిట్ అద్భుత ప్రదర్శన చేసింది. ముఖేష్ కుమార్, లుంగి ఎన్‌గిడి, టీ నటరాజన్ కీలక ఓవర్లలో కచ్చితత్వంతో బౌలింగ్ చేశారు. అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, విప్రజ్ నిగమ్ వంటి స్పిన్నర్లు మిడిల్ ఓవర్లల్లో సత్తా చాటుతున్నారు. చెన్నై, గుజరాత్, బెంగళూరుతో ఆడాలంటే మాత్రం అదనపు బౌలింగ్ వనరులు తప్పనిసరి. ఈ పరిస్థితుల్లో స్టార్క్ జట్టులో చేరితే బాగుంటుందని ఆశించింది గానీ, అది సాధ్యపడేలా లేదు. గాయంతో ఉన్నప్పటికీ స్టార్క్ జట్టు యాజమాన్యంతో నిరంతరం సంప్రదింపుల్లో ఉన్నాడు. ప్రస్తుతం భుజం, మోచేతికి అయిన గాయం నుంచి కోలుకుంటున్నానని, వీలైనంత త్వరగా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో చేరడానికి కట్టుబడి ఉన్నానని స్టార్క్ స్పష్టం చేశాడు. ఈ సీజన్ ప్రారంభంలో అందుబాటులో లేనందుకు అభిమానులకు క్షమాపణ సైతం చెప్పాడు.

# ఐపీఎల్ వల్లే సర్వనాశనమయ్యా.. : ఇంగ్లాండ్ దిగ్గజ బ్యాటర్ కెవిన్ పీటర్సన్



భారత ప్రీమియర్ లీగ్ ఎంతోమందికి వరంగా మారితే, తన విషయంలో మాత్రం అది శాపంగా మారిందని ఇంగ్లాండ్ మాజీ సారథి కెవిన్ పీటర్సన్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఐపీఎల్ వల్ల తన క్రికెట్ ప్రయాణం ఎలా దెబ్బతిన్నదో వివరిస్తూ ఆయన ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుపై తీవ్ర విమర్శలు గుప్పించాడు. పీటర్సన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తాను ఐపీఎల్‌లో ఆడాలని నిర్ణయించుకున్న సమయం నుంచి ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు తనపై కక్షగట్టిందని పేర్కొన్నాడు. తాను భారత్‌లో జరుగుతున్న ఈ లీగ్‌లో పాల్గొనడం బోర్డులోని పెద్దలకు నచ్చలేదని, అందుకే తనపై రకరకాల కుట్రలు పన్నా రని ఆయన ఆరోపించాడు. మీడియాను కూడా తనపైకి ఉసిగొ ల్పి, తన ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నించారని పీటర్సన్ వాపోయాడు. "నేను ఐపీఎల్ కోసం చాలా త్యాగాలు చేశాను. ఆ నిర్ణయం వల్లే నా కెరీర్ నాశనమైంది. నేను ఇంగ్లాండ్ తరపున 104 టెస్టులు ఆడాను, కానీ నాకు 150 నుంచి 160 టెస్టులు ఆడే సత్తా ఉంది. కేవలం బోర్డు వ్యతిరేకత వల్లే 33 ఏళ్లకే నా అంతర్జాతీయ క్రికెట్ ముగిసిపోయింది" అని ఆయన తెలిపాడు. ప్రస్తుత ఇంగ్లాండ్ ఆటగాడు జోస్ బట్లర్ తనకు కృతజ్ఞతలు చెప్పాడని, తన పోరాటం వల్లే నేడు ఇంగ్లాండ్ ఆటగాళ్లందరికీ ఐపీఎల్‌లో ఆడే స్వేచ్ఛ దొరికిందని పీటర్సన్ గుర్తుచేశాడు. ఇంతటి అద్భుతమైన రికార్డు ఉన్నప్పటికీ, రాజకీ యాల కారణంగా తాను త్వరగా రిటైర్ అవ్వాల్సి వచ్చిందని ఆ యన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి.


# వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మ్హాత్రేలకు బీసీసీఐ షాక్



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రతిష్టాత్మకంగా భావించే అండర్-25 జట్టు ఎంపికలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాబోయే కాలంలో భారత టెస్ట్ జట్టుకు వెన్నెముకగా నిలిచే ఆటగాళ్లను గుర్తించేందుకు బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రత్యేక టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన 25 మంది సభ్యుల జాబితాలో వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మ్హాత్రే పేర్లు లేకపోవడం గమనార్హం. శ్రీలంకలో జరగనున్న రెడ్ బాల్ క్రికెట్ సిరీస్ కోసం భారత అండర్-19, అండర్-25 జట్లు పయనమవనున్న తరుణంలో ఈ నిర్ణయం వెలువడింది.ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ ముగిసిన వెంటనే, బీసీసీఐ ఈ ప్రత్యేక నాలుగు రోజుల మ్యాచ్‌ల టోర్నమెంట్‌ను ప్రారంభించనుంది. దేశవ్యాప్తంగా ఉన్న 64 మంది అత్యుత్తమ యువ క్రికెటర్లను నాలుగు జట్లుగా విభజించి ఈ పోటీలు నిర్వహిస్తారు. ఈ ప్రతిభావంతులను ఎంపిక చేయడానికి ఒక ప్రత్యేక ప్రాతిపదికను అనుసరించారు. అందులో 25 మంది ఆటగాళ్లు సి.కె. నాయుడు ట్రోఫీ, అండర్-23 వన్డే మ్యాచ్‌ల నుంచి, మరో 25 మంది ఆటగాళ్లను రంజీ ట్రోఫీ, విజయ్ హజారే, సయ్యద్ ముస్తాక్ అలీ వంటి ప్రధాన టోర్నీల నుంచి ఎంపిక చేశారు. మిగిలిన 14 స్థానాలను ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగా భర్తీ చేయనున్నారు.వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మ్హాత్రే వంటి మేటి ఆటగాళ్లను ప్రాథమిక జాబితాలో చేర్చకపోవడానికి ఒక బలమైన కారణం ఉంది. వీరిద్దరూ ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బిజీగా ఉన్నారు. ఆయుష్ మ్హాత్రే చెన్నై సూపర్ కింగ్స్ తరపున, వైభవ్ సూర్యవంశీ రాజస్థాన్ రాయల్స్ జట్టులో సభ్యులుగా ఉన్నారు. ఐపీఎల్ ముగిసిన తర్వాత ఎంపిక చేసే టాప్ 14 మంది ఆటగాళ్ల జాబితాలో వీరి పేర్లు ఉండే అవకాశం మెండుగా ఉందని సమాచారం. కాబట్టి అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.ప్రస్తుతం ఎంపికైన జట్టులో ఆయుష్ దోసేజా, యశ్ ధుల్, మయాంక్ వర్మ, ఆయుష్ పాండే, శాశ్వత్ రావత్, మహేష్ పిథియా, రాజ్ లింభాని, ఆర్య దేశాయ్, సిద్ధార్థ్ దేశాయ్, ఆకిబ్ ఖాన్, కార్తీక్ యాదవ్, విద్యాధర్ పాటిల్, కె. హిమతేజ, భువనగిరి పున్నయ్య, పుఖరాజ్ మాన్, యశవర్ధన్ దలాల్, పార్థ్ వత్స్, ఈడెన్ ఆపిల్ టామ్, హిమాన్షు సింగ్, అమన్ మోఖడే వంటి ఆటగాళ్లు ఉన్నారు.

# పెద్ది విడుదల జూన్‌కు మారినట్లేనా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదల తేదీపై గందరగోళం నెలకొంది. మొదట ఈ సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, తాజా పరిణామాలు చూస్తుంటే ఆ తేదీకి రావడం కష్టమేనని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల 'చెన్నై లవ్ స్టోరీ' ఈవెంట్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ సినిమా వాయిదా పడే అవకాశాలపై వ్యాఖ్యలు చేయడంతో మెగా అభిమానులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై వివాదం రేగడంతో ఆయన తర్వాత వివరణ ఇచ్చారు. మరోవైపు, 'రాకాస' టీంతో మాట్లాడిన సమయంలో 'సినిమా లేట్ అవ్వదు' అని రామ్ చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ కాస్త కూల్ అయ్యారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు చూస్తే వాయిదా అనివార్యంగా కనిపిస్తోంది.



తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' సినిమా జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం చిత్ర యూనిట్ రెండు తేదీలను పరిశీలిస్తోంది. జూన్ 4 లేదా జూన్ 24. ఈ తేదీల్లో ఏదో ఒకదానిని ఫైనల్ చేయాలని భావిస్తున్నారు. త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. కీలక సన్నివేశాల్లో రామ్ చరణ్ పాల్గొంటూ బిజీగా ఉన్నారు. సినిమాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు టీమ్ కష్టపడుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ముఖ్య పాత్రల్లో శివరాజ్ కుమార్, జగపతిబాబు , అలాగే 'మిర్జాపూర్' ఫేమ్ దివ్యేందు శర్మ కనిపించనున్నారు. సంగీతాన్ని ఏఆర్ రెహమాన్ అందిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పాటలు మంచి స్పందన పొందాయి. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రాగానే ప్రమోషన్స్‌ను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేలా యూనిట్ ప్లాన్ చేస్తోంది.

# అట్లీ, అల్లు అర్జున్ మూవీ పోస్టర్ విడుదల



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఎఎ22ఎక్స్ 6'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది. సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంటారు. కానీ టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతో పాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలు ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైంది.

-------

# అల్లరి నరేశ్ 'కనక దుర్గ'...
## కెమెరా స్విచాన్ చేసిన కొణిదెల సురేఖ



విలక్షణ నటుడు అల్లరి నరేశ్ హీరోగా 'కనక దుర్గ' అనే కొత్త చిత్రం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సురేఖ కొణిదెల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తమిళ చిత్ర పరిశ్రమలో విజయవంతమైన నిర్మాణ సంస్థ అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్, ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. టెంపుల్ టౌన్ పిక్చర్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్న ఈ భక్తి ప్రధాన యాక్షన్ చిత్రానికి బీవీఎస్ రవి కథను అందించారు. ఇందులో కాజల్ చౌదరి హీరోయిన్‌గా, సుబ్బరాజు కీలక పాత్రలో నటించనున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, మెగాస్టార్ చిరంజీవి అర్ధాంగి కొణిదెల సురేఖ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. స్వప్న దత్ గౌరవ దర్శకత్వం వహించారు.భక్తి, యాక్షన్, భావోద్వేగాల కలయికగా ఈ సినిమా ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం తెలిపింది. ఈ కార్యక్రమానికి అల్లు అరవింద్‌తో పాటు శ్యామ్ ప్రసాద్ రెడ్డి, హరీశ్ శంకర్, ప్రశాంత్ వర్మ, కోన వెంకట్, స్వప్న దత్ వంటి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు.దక్షిణ భారతంలో తమ ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ, ఇప్పుడు 'కనక దుర్గ'తో తెలుగులోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందని అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు.



# అవును పెళ్లయ్యింది....
## నలుగురు పిల్లలు
### విమర్శకులకు నటి త్రిష ఘాటు రిప్లై

కొన్ని రోజులుగా నటి త్రిష పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. నటుడు, టీవీకే అధినేత విజయ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా త్రిష సినిమాలు మానేస్తున్నారని నటుడు చిత్రా లక్ష్మణన్ ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో చెప్పడం తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై ఆమె తనదైన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో ఈ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. అవును సినిమాలు మానేశాను. ఒక పెద్ద వ్యాపారవేత్తను పెళ్లి చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను. మీ ఊహాగానాలకు ఇది సరిపోతుందా?. ఈరోజు మీరు వార్తలు రాసుకోవడానికి ఇది చాలా.. మరేదైనా జోడించమంటారా' అంటూ వ్యంగ్యంగా రాసుకొచ్చారు.. దీంతో ఆమె సినిమాలు మానేయనున్నారంటూ వస్తోన్న వార్తలకు చెక్ పడినట్లైంది. అసలేం జరిగిందంటే.. యూట్యూబ్ వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు చిత్రా లక్ష్మణన్ బదులిచ్చారు. ఇకపై సినిమాల్లో కొనసాగాలని త్రిష అనుకోవడం లేదని.. అవకాశాలనూ అందిపుచ్చుకోవడం లేదన్నారు. దీంతో ఎన్నో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆమె పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టనున్నారని వార్తలు వచ్చాయి. తాజా పోస్ట్‌తో వీటికి తనదైన స్టైల్‌లో త్రిష బదులిచ్చారు. ప్రస్తుతం ఆమె సూర్య 'కరుప్పు'(తెలుగులో 'వీరభద్రుడు'), 'విశ్వంభర'లో నటిస్తున్నారు.

# అనన్య పాండే మూవీ చాంద్ మేరా దిల్

బాలీవుడ్ యువ నటి అనన్యా పాండే, 'కిల్' సినిమాతో మెప్పించిన లక్ష్య జంటగా నటిస్తున్న కొత్త సినిమా 'చాంద్ మేరా దిల్'. ఈ సినిమా మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. హైదరాబాద్ నేపథ్యంలో రాబోతున్న ఈ టీజర్ చూస్తుంటే.. ఇదొక స్వచ్ఛమైన క్యాంపస్ లవ్ స్టోరీ అని అర్థమవుతోంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలో ఆరవ్, చాందిని అనే ఇద్దరు విద్యార్థుల మధ్య మొదలైన ప్రేమ, ఆ తర్వాత వారి జీవితాల్లో ఎదురైన మలుపులు, బాధాకరమైన సంఘటనలను ఈ సినిమాలో చాలా ఎమోషనల్‌గా చూపించబోతున్నారు. మరో విశేషమేమిటంటే, ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం హైదరాబాద్‌లోనే జరిగింది, ఇది తెలుగు ప్రేక్షకులకు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తోంది. సచిన్-జిగర్ అందించిన మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. నిజానికి ఈ సినిమా ఏప్రిల్‌లోనే రిలీజ్ కావాల్సి ఉంది, కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా వేసి, ఇప్పుడు మే 22న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.

-------



# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ



'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది.టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ఎ÷-లాన్ చేస్తున్నారట.ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట.అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.